ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

డిసెంబర్ 7న జరుగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్ దరఖాస్తులను ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్ www.bse.ap.gov.in లో ఈనెల 15లోగా పంపాలని డిఇఒ యు.మాణిక్యంనాయుడు తెలిపారు. పరీక్ష రుసుము చెల్లించేందుకు ఈనెల 16 చివరి తేదీ అని, ప్రింటెడ్ నామినల్ రోల్, ఒరిజినల్ ఎస్‌బిఐ కలెక్ట్ రశీదును సంబంధిత డిఇఒ కార్యాలయంలో సమర్పించేందుకు 18వ తేదీ ఆఖరు అని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్ ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి సౌకర్యం లేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతూ , 7వ తరగతి లో 55శాతం మార్కులు (ఎస్‌సి, ఎస్‌టిలకు 50శాతం) ఉండాలని, కుటుంబ సంవత్సర ఆదాయం రూ.3.50లక్షల లోపు ఆదాయం ఉండాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఎటువంటి ధ్రువపత్రాలు అవసరం లేదని తెలిపారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి

- రూ.2 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి
- విశాఖలో టిసిఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి/దత్తిరాజేరు

ఉత్తరాంధ్రను అన్ని రంగాల్లో అభివద్ధి చేసే బాధ్యత తనదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు, విశాఖలో రాబోయే ప్రపంచ స్థాయి పరిశ్రమలు, విజయనగరం, పార్వతీపురం జిల్లాల పరిధిలోని గిరిజన కేంద్రీయ విద్యాలయం ఇందుకు ఎంతో తోడ్పడతాయని అన్నారు. వీటికితోడు రూ.2వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తామని, నదులు అనుసంధానం చేస్తామని చెప్పారు. గత పాలకుల వల్ల భోగాపురం ఎయిర్ పోర్టు ఆలస్యమైందని విమర్శించారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని దత్తిరాజేరు మండలం దత్తి గ్రామానికి ఆయన బుధవారం వచ్చారు. పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేశారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పొట్నూరు అప్పలరాజుకు, ఆయన తల్లికి పింఛను అందజేశారు. కన్నీరు పెట్టిన అప్పలరాజుకు కుమార్తెను ఓదార్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్రాలోని వంశధార, నాగావళి, చంపావతి, వేగావతి తదితర నదులు అనుసంధానం చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తిచేసి గోదావరి నుంచి వంశధారకు అనుసంధానం చేయడం ద్వారా నీటి ఎద్దడి తీరుతుందని అన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో అత్యంత కీలకంగావున్న తోటపల్లి ప్రాజెక్టు పనులు తమ హయాంలోనే పూర్తయ్యాయని, రామ తీర్థసాగర్ ప్రాజెక్టు పనులు కూడా తామే ప్రారంభించామని అన్నారు. వచ్చే రెండేళ్లలో ఉత్తరాంధ్రలోని పెండింగ్ ప్రాజెక్టులకు రూ.2వేల కోట్ల వ్యయంతో ప్రాజెక్టులు పూర్తిచేస్తామన్నారు. అటు విశాఖ నగరానికి టిసిఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయని, ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయని తెలిపారు. రూ. కోటీ 47 లక్షలతో ఆర్‌సిఆర్ మిటల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటవుతోందన్నారు. విశాఖ, రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవేతో దేశమంతటా రవాణాకు కనెక్టివిటీ మెరుగవుతుందని సిఎం చెప్పారు.

జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, సామాజిక భద్రతలో భాగంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం పేదల గౌరవాన్ని పెంచిందన్నారు. జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పథకం క్రింద 2,75,681 మందికి సుమారు 116.95 కోట్ల రూపాయలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ప్రతి నెల ఒకటవ తేదీనే 95శాతం మందికి పెన్షన్లను అందజేస్తున్నామన్నారు. భోగాపురం విమానాశ్రయం జిల్లాకు గ్రోత్ ఇంజన్ గా మారే అవకాశం ఉందని, ఇది పూర్తయితే అభివృద్ధి వేగం పెరుగుతుందని అన్నారు. పర్యాటకం, సేవా రంగంలో అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఎక్కువ ఉన్నాయనీ కలెక్టర్ వివరించారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను కేటాయించనున్నట్లు ప్రకటించారు. మూడో సంతానంగా ఆడబిడ్డ పుడితే రూ.50వేలు మగ పిల్లవాడు పుడితే ఆవు దూడ ఇస్తామని తాము గతంలో ప్రకటించామని, రెండో విడత త్వరలోనే అమలు చేయనున్నామని ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో సెర్ప్ సిఇఒ వాకాటి కరుణ, మార్గదర్శకులు బంగారు కుటుంబాల సభ్యులు, మంత్రి సంధ్యారాణి, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

పొట్నూరు అప్పలరాజు కుటుంబంతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

నియోజకవర్గానికి పలు హామీలు

మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానికుల విజ్ఞప్తి మేరకు గజపతినగరం నియోజకవర్గానికి సిఎం చంద్రబాబు పలు హామీలు ఇచ్చారు. రూ.25 కోట్లు వ్యయంతో సారవగెడ్డ మినీ రిజర్వాయర్ రెండేళ్లలో పూర్తిచేసి నీరందిస్తామన్నారు. మత్స్యకారులకు జెట్టీ కట్టిస్తామని చెప్పారు. జామి మండలంలోని శాసనాపల్లి సమీపంలో హై లెవల్ బ్రిడ్జ మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. మర్రివలస నుంచి గజపతినగరం వరకూ నూతన రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు.

మీటింగ్ కావాలా? ఫొటో కావాలా??

ప్రజాశక్తి - దత్తిరాజేరు

'మీకు మీటింగ్ కావాలా? నాతో ఫోటో కావాలా..! మీకు ఏది కావాలంటే అదే, ఎందుకంటే వాతావరణం బాగోలేదు. సమయం కూడా తక్కువ ఉంది... మీరే తేల్చుకోండి అన్నారట ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు... అయితే., ఫోటోనే కావాలన్నారట ఎక్కువ మంది తెలుగు తమ్ముళ్లు...!

దత్తిరాజేరు మండలం దత్తిలో పింఛన్ల పంపిణీకి వచ్చిన చంద్రబాబు గజపతినగరం నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనుకున్న సమయానికి పింఛన్ల పంపిణీ, ప్రజావేదిక కార్యక్రమం పూర్తికాకపోవడంతో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని పావుగంటలోనే ముగించి, మిగిలిన ముప్పావుగంటపాటూ వచ్చిన తమ్ములతో ఫోలు దిగేశారట. ఆ పావుగంట సమావేశంలోనూ పార్టీ బలోపేతానికి అందరూ కృషిచేయాలని బాబు సూచించినట్టుగా సమాచారం. 'ఎవరు ఎంతమేర పనిచేస్తున్నారో నాకు అంతా తెలుసు.... నా వద్ద సమాచారం ఉంది. కష్టపడినవారికి గుర్తింపు ఉంటుంది' అంటూ పైపైన షోయింగ్ చేస్తున్న నాయకులకు పరోక్షంగా చురకలు అంటాచారట. కష్టపడిన వారికి కూర్చోబెట్టి కాఫీ ఇస్తానని, పనిచేయని వారికి అది కూడా ఇవ్వకుండా ఇంటికి పంపించేస్తానని హెచ్చరించినట్లు తెలిసింది. ఇటు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ఉక కూడా దిశానిర్దేశం చేసినట్టుగా సమాచారం. నియోజకవర్గంలో పార్టీ అంతర్గత సమస్యలు ఎక్కువగానే ఉన్నాయని, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని బాబు సూచించారట. పార్టీ సమావేశాలకు ఎక్కువగా హాజరుకావాలని ఆదేశించినట్టుగా తెలిసింది. కార్యకర్తలు చెప్పిన విషయాలను అలక్ష్యం చేస్తే అనైక్యతకు దారితీస్తుందని హితబోధ చేసినట్టుగా బోగట్టా. అంతకు ముందు ప్రజావేదికపై బాబు ప్రసంగిస్తూ మంత్రి శ్రీనివాస్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. యువకుడు, ఉత్సాహ వంతుడు, విద్యావంతడు కావడం వల్ల తొలి సారి ఎమ్మెల్యే అయినా మంత్రి పదవి ఇచ్చామని, బాగానే పనిచేస్తున్నారని బాబు చెప్పడంతో తెలుగు తమ్ముళ్ల హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు. ఇంకా ఎక్కువ సమయం కేటాయించి, ప్రజలకు అందుబాటులో ఉండాలని కూడా శ్రీనివాస్‌కు బాబు సూచించారు. పనిలో తేడా ఉంటే ప్రజలు కూడా అడగవచ్చని అన్నారు. అనంతరం సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరితోనూ చంద్రబాబు చకాచకా సెల్ఫీ దిగి విజయవాడ పయనమయ్యారు.

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

సిఎం చంద్రబాబుకు దత్తి గ్రామంలో ఘన స్వాగతం లభించింది. దత్తిలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ కు బుధవారం మధ్యాహ్నం 12.02 గంటలకు ముఖ్యమంత్రి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్ చార్జ్ మంత్రి వంగలపూడి అనిత, గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, జిల్లా ఎస్‌పి ఎఆర్ దామోదర్, జెసి ఎస్.సేతుమాధవన్ తదితరులు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, గాదె శ్రీనివాసులు నాయుడు, కావలి గ్రీష్మ, ఎమ్మెల్యేలు కిమిడి కళా వెంకటరావు, కోండ్రు మురళీ మోహన్, కోళ్ల లలితకుమారి, అతిధి విజయలక్ష్మి గజపతిరాజు, ఆర్‌విఎస్‌కెకె రంగారావు, లోకం నాగమాధవి, బోనెల విజయచంద్ర, ఎన్.ఈశ్వరరావు.. సిఎంకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

ఎపి అభివృద్ధికి నావికుడు చంద్రబాబు

మంత్రులు అనిత, కొండపల్లి

ముఖ్యమంత్రి చంద్రబాబు ఎపి అభివృద్ధికి నావికుడిలా మారారని రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. దత్తి గ్రామంలో జరిగిన ప్రజా వేదికలో హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, విజయనగరం జిల్లాను అభివృద్ధి చెందిన జిల్లాగా తీర్చిదిద్దేందుకు సిఎం కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ, పేదరిక నిర్మూలన, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, పేదల సేవలో ...పేరుతో ప్రతి నెల ఏదో ఒక జిల్లాకు పింఛన్ల పంపిణీకి వెళ్తూ, ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. సారవ గెడ్డ ప్రాజెక్టు తమ నియోజకవర్గ ప్రజల ఏళ్లనాటి కల అని, దాన్ని మంజూరు చేయాలని మంత్రి కోరారు. అలాగే తోటపల్లి గజపతినగరం కాలువ, తోటపల్లి కుడి కాలువ పూర్తి చేసి సాగునీరు అందించాలని కోరారు. జిల్లాలో జ్యూట్, ఫెర్రో, సుగర్ పరిశ్రమలు మూతపడ్డాయని, కొత్త పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి కృషి చేయాలని కోరారు.

బంగారు కుటుంబాలతో ముఖ్యమంత్రి ముఖాముఖి

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి రూ.5లక్షలు తక్షణ సహాయం

ప్రజాశక్తి-దత్తిరాజేరు

దత్తి లో నిర్వహించిన ప్రజా వేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బంగారు కుటుంబాలు, మార్గదర్శిలతో ముఖాముఖి మాట్లాడారు. భర్త లేని తంతిపాకుల నాగమణికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారని, కుమార్తె ఇంటర్ చదివి మానేసిందని, ఆమెకు బి.ఎస్.సి నర్సింగ్ చదవాలని ఉందని తెలుపగా మార్గదర్శి తాడ్డి త్రినాధరావు ఆమెకు బిఎస్‌సి నర్సింగ్ చేయించే బాధ్యత తీసుకున్నారని ముఖ్యమంత్రికి వివరించారు. కుమారునికి డిగ్రీ పాస్ అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. అంతే కాకుండా నాగమణికి కిరాణా షాప్ పెట్టుకునేలా తోడ్పడి, అదనపు ఆదాయం వచ్చేలా చూడాలని కలెక్టర్‌కు సిఎం సూచించారు. మరో బంగారు కుటుంబం ధనుంజయ నాయుడు అనారోగ్య సమస్యతో బాధపడుతూ తన అన్న గారి పిల్లలకు కూడా తానే దిక్కయ్యానని ముఖ్యమంత్రికి వివరించగా ముఖ్యమంత్రి స్పందించి ఆయన ఆరోగ్య ఖర్చుల కోసం 5 లక్షల రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించారు. సిఎం ఆదేశాలను కలెక్టర్ అమలు చేస్తూ సమావేశం ముగిసిన గంటలోనే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో లబ్ధిదారునికి కలెక్టర్ అందించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ సేధు మాధవన్, డిఆర్‌డిఎ పీడీ శ్రీనివాస్ పాణి తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న కలెక్టర్ రామసుందర్‌రెడ్డి

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, మారిక గిరిజనులు

రేషన్ కోసం 11 కిలోమీటర్లు నడక

ప్రజాశక్తి-వేపాడ

తమ గ్రామంలోనే రేషన్ సరుకులు పంపిణీ చేయాలని కోరుతూ బుధవారం కరకవలసలో సిపిఎం ఆధ్వర్యాన మారిక గిరిజనులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.అప్పారావు, నాయకులు చల్లా జగన్ మాట్లాడుతూ కరకవలస పంచాయతీ పరిధిలోని ఐదు గ్రామాల గిరిజనులు ప్రతి నెలా రేషన్ సరుకుల కోసం 11 కిలోమీటర్ల దూరంలోని కరకవలస రావాల్సి వస్తోందన్నారు. అంతదూరం కాలినడకన సరుకులు మోసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నేటికీ కొనసాగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇవేనా గిరిజనులకు పాలకులు కల్పిస్తున్న స్వాతంత్ర్య ఫలాలని ప్రశ్నించారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ఆ గ్రామంలోనే రేషన్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మారిక గిరిజనులు పాల్గొన్నారు.

సరస్‌ను పరిశీలించిన సెర్ప్ సిఇఒ

ప్రజాశక్తి-విజయనగరంకోట

విజయనగరం ట్యాంక్ బండ్ రోడ్డులో ఏర్పాటు చేసిన సరస్ (అఖిల భారత డ్వాక్రా బజార్ ఎగ్జిబిషన్)ను సెర్ప్‌సిఇఒ వాకాటి కరుణ బుధవారం సందర్శించారు. స్వయం సహాయక సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను పరిశీలించి, మహిళల సృజనాత్మకత, శ్రమ, నైపుణ్యాన్ని ప్రోత్సహించారు. సరస్ ఎగ్జిబిషన్లో మహిళల తయారీ ఉత్పత్తులను ప్రదర్శించడం ద్వారా, స్థానిక వాణిజ్య, సాంస్కృతిక విలువలను ప్రజలకు చేరుస్తూ, ఆర్థిక స్వావలంబనను పెంపొందించడం లక్ష్యంగా ఉందని తెలిపారు. ప్రజలంతా మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి ఆర్థిక మద్దతు అందించాలని కోరారు. వంగర క్లీన్ మాప్ స్టిక్స్ యూనిట్, ఆత్రేయపురం పూతరేకులు, గంట్యాడ మండలం జ్యూట్ బ్యాగులు, పశ్చిమగోదావరి పికిల్ యూనిట్స్, అనకాపల్లి హెర్బల్ ఉత్పత్తులు పరిశీలించి వారితో మాట్లాడారు. కార్యక్రమంలో సెర్ప్ హెచ్‌ఆర్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్, వెలుగు ఎపిడి సావిత్రి, ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్, సరస్ స్టేట్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, డిపియంలు రాజ్ కుమార్, చిరంజీవి, లక్ష్మునాయుడు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

సరస్‌లో ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్న సిఇఒ కరుణ

నేర నియంత్రణకు మరిన్ని సిసి కెమెరాలు

ఎస్‌పి ఎఆర్ దామోదర్

ప్రజాశక్తి-దత్తిరాజేరు

పెదమానాపురం పోలీసు స్టేషన్‌ను ఎస్‌పి ఎఆర్ దామోదర్ బుధవారం సందర్శించారు. పోలీసు స్టేషను పరిసరాలను, రిసెప్షన్ పరిశీలించారు. పోలీసు స్టేషను పరిధిలో నేరాల నియంత్రణకు మరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషను ప్రాంగణంలోగల వివిధ కేసుల్లోని సీజ్ చేసిన వాహనాలను నూతన చట్టాలను అనుసరించి వాహన యజమానులకు అప్పగించాలన్నారు. అనంతరం, పోలీసు స్టేషనులో పని చేసే పోలీసు సిబ్బందితో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు.పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులు, వద్ధులు, మహిళలు పట్ల అప్యాయంగా మాట్లాడి, వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. స్టేషను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి నేరాలకు పాల్పడే వారిని, గంజాయి, మహిళలు పట్ల దాడులకు పాల్పడే వారిని, బాలలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదేశించారు. గంజాయి వినియోగించే స్థావరాలపై ప్రత్యేక దష్టి కేంద్రీకరించాలని తెలిపారు.పోలీసు స్టేషన్లలో దర్యాప్తులో ఉన్న వివిధ కేసులను, రికార్డులను పరిశీలించి, ఆయా కేసుల్లో దర్యాప్తును పూర్తి చేయాలని ఆదేశించారు.

ఉత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-దత్తిరాజేరు

ఈనెల 5,6 తేదీల్లో జరగనున్న విజయనగరం ఉత్సవాల గోడ పత్రికను జిల్లా ఇంచార్జి మంత్రి వంగలపూడి అని, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆవిష్కరించారు. విజయనగర వైభవాన్ని చాటి చెప్పేవిధంగా ఉత్సవాలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, ఎమ్మెల్యేలు కిమిడి కళా వెంకట్రావు, కోళ్ల లలిత కుమారి, పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, మార్క్ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగారురాజు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఉత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రులు

కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న ఎంజి రోడ్డు

కొండెక్కిన ధరలు

ప్రజాశక్తి-విజయనగరం కోట

దసరా పండగ నేపథ్యంలో విజయనగరం మార్కెట్లో ధరలు కొండెక్కాయి. అధికారుల నియంత్రణ లేక కొనుగోలుదారుల జేబులకు చిల్లులు పడ్డాయి. దసరా సందర్భంగా విజయనగరం పరిసర ప్రాంతాల చుట్టూ ఉన్న ప్రజలు నగరంలో సామాగ్రి కొనుగోలు చేస్తుంటారు. అయితే పండగ నేపథ్యంలో ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో ఇబ్బందులు పడ్డారు. కొబ్బరి కాయలు, అరటిపళ్ల నుంచి కిరాణా సామాగ్రి వరకు అన్నింటి ధరలూ పెరిగిపోయాయి.

నిన్న మొన్నటి వరకు అతి చిన్న కొబ్బరికాయ హోల్‌సేల్‌లో పది రూపాయలకు దొరికితే నేడు రూ.30 నుంచి రూ.40 వరకు అయ్యింది. అరటిపళ్ల డజను రూ.60ంచి వంద రూపాయలు వరకు మార్కెట్లో ఉన్నాయి. పూలు, పళ్ల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయి. పండ్ల ధరలు సైతం అందుబాటులో లేకుండా పోయాయి.

మడ్డువలస ప్రాజెక్టు నుంచి దిగువకు విడిచిపెడుతున్న నీరు

మడ్డువలసకు భారీ వరద నీరు

4 గేట్ల ద్వారా 10513 క్యూసెక్కుల నీరు విడుదల

ప్రజాశక్తి- వంగర

మండలంలోని గొర్లె శ్రీరాములునాయుడు మడ్డువలస ప్రాజెక్టుకు ఎగువను కురుస్తున్న వర్షాలు కారణంగా సువర్ణముఖి, వేగావతి నదుల నుంచి పదివేల క్యూ సెక్కుల వరద నీరు బుధవారం వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి 10, 513 క్యూ సెక్కుల నీటిని నాగావళి నదిలోకి విడిచి పెట్టినట్లు ప్రాజెక్ట్ ఎఇ కె.నితిన్ కుమార్ తెలిపారు. కుడి, ఎడమ కాలువల ద్వారా మరో 360 క్యూ సెక్కుల నీటిని ఆయకట్టుకు విడిచి పెడుతున్నామన్నారు. ప్రాజెక్ట్ లెవెల్ నీటిమట్టం 65 మీటర్లు కాగా, ప్రస్తుతం 64.28 మీటర్లు లెవెల్ నీటిమట్టం ఉందని వెల్లడించారు.

ట్రూఅప్ ఛార్జీలు తిరిగి చెల్లించాలి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

గత ఐదేళ్ల నుండి ట్రూ అప్ ఛార్జీలు వాసులు చేయడం చాలా దుర్మార్గమని, తాజాగా జిఎస్‌టి తగ్గిందని చెబుతున్న పాలకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వసూలు చేసిన ట్రూ అప్ ఛార్జీలను వినియోగదారులకు చెల్లించాలని సిపిఐఎంఎల్ నాయకులు రెడ్డి నారాయణరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భవిష్యత్తులో స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని ప్రజలు గ్రహించాలని, స్మార్ట్ మీటర్లు బించిన తరువాత మరో రూ.3వేల కోట్లు భారం వేసే ఆలోచనలో ఉన్నారని పేర్కొన్నారు.

పాత కార్మికులను కొనసాగించాలి



నిరసన తెలుపుతున్న మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరం కార్పొరేషన్ లో 37, 38 , 48, 49 ,56 సచివాలయాల పరిధిలో ఉన్న మొత్తం కార్మికులను నిలుపుదల చేసి బుధవారం నుంచి కొత్తగా వచ్చిన థర్డ్ పార్టీ కార్మికులతో పని చేయించడం పట్ల ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుందని ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.జగన్మోహన్రావు తెలిపారు. పాత వారిని వేరే చోటకు మార్పు చేసి కొత్తవారితో పని చేయించడంతో కార్మికుల తీవ్ర ఆందోళన చెందుతున్నారని, పండగ పూట కార్మికులను ఆందోళన గురి చేయడం సరికాదని అన్నారు. మున్సిపల్ పాలకవర్గం థర్డ్ పార్టీ విధానంలో కొత్తగా తీసుకున్న 45 మందిని విజయనగరం కార్పొరేషన్ లో అవసరం మేరకు అన్ని సచివాలయాలకు సర్దుబాటు చేయాలన్నారు. పాత కార్మికులను యధావిధిగా కొనసాగించాలని అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జి విజయరామరాజు, నాగమ్మ, లక్ష్మి, సూర్యనారాయణ, సూర్య ప్రకాష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు మాంసం దుకాణాలు బంద్ : కమిషనర్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం నగరంలో ఎక్కడా మాంసవిక్రయాలు చేపట్టరాదని నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం పశువధలు గాని, మాంసం విక్రయాలు గాని చేయరాదని తెలిపారు. ఎక్కడైనా నిబంధనలు అతిక్రమించి మాంసవిక్రయాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. మాంసవిక్రయాల నియంత్రణకై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

బిఎస్ ఎన్ఎల్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు సందర్భంగా నగరంలో బిఎస్ ఎన్ ఎల్ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. బి ఎస్ ఎన్ ఎల్ కార్యాలయం నుంచి ప్రారంభించిన ర్యాలీ కోట జంక్షన్ మీదుగా తిరిని బిఎస్ఎన్ఎల్ కార్యాలయానికి చేరుకుంది.ర్యాలీని ఉద్దేశించి డిజిఎం దాలినాయుడు మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ 25 ఏళ్లు పూర్తి చేసుకుని సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు సందర్భంగా సంస్థ అనేక బంపర్ ఆఫర్లు ప్రకటించిందన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు అలుగు వెంకటరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న బిఎస్ఎన్ఎల్ అధికారులు, ఉద్యోగులు

కేక్ కట్ చేస్తున్న ఎమ్‌పి అప్పలనాయుడు, టిడిపి నాయకులు

చంద్రబాబు సిఎం పదవికి 15 ఏళ్లు..
టిడిపి నాయకుల సంబరాలు

ప్రజాశక్తి-విజయనగరంకోట
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాలో ఈనెల 1వ తేదీనాటికి 15ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం టిడిపి కార్యాలయం అశోక్‌బంగ్లాలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు కట్ చేశారు. అనంతరం ఎంపి మాట్లాడుతూ 3 దశాబ్దాలు పైబడి అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్నా ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలూ శ్రమించారని, వారి సారధ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల ఖ్యాతి దేశ సరిహద్దులు దాటి ప్రపంచ స్థాయికి చాటి చెప్పే విధంగా పరిపాలన చేశారని అన్నారు. ఇంకో మూడు దశాబ్దాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆయనే ముఖ్యమంత్రిగా ఉంటారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మూడో రోజుకు జిందాల్ నిర్వాసితుల దీక్ష

ప్రజాశక్తి-శృంగవరపుకోట
జిందాల్ కంపెనీ సేకరించిన భూములు తిరిగివ్వాలని కోరుతూ బొడ్డవరలో నిర్వాసితులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడో రోజుకు చేరాయి. దీక్షలలో తంపల రాజు, గుద్దెల ఈశ్వరరావు, గుడిమెట్ల సత్యనారాయణ, సోముల రవణ, గంగిరెడ్డి రోజా, ఎం.కొత్తమ్మ, పాగి ఎర్రయ్యమ్మ, సింగారం సిన్నాలమ్మ, బసవ లక్ష్మి పాల్గొన్నారు.

3,4న సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ

ప్రజాశక్తి-వేపాడ
ఈ నెల 3, 4వ తేదీల్లో ఓన్ సోర్స్ రెవెన్యూపై సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు ఎంపిడిఒ సిహెచ్.సూర్యనారాయణ తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే శిక్షణకు వారంతా హాజరుకావాలని కోరారు.

ర్యాలీలో పాల్గొన్న తహశీల్దార్ రాములమ్మ, ఎంపిటిసి తులసి తదితరులు

ఎం.సింగవరంలో గ్రామసభ

ప్రజాశక్తి-వేపాడ
మండలంలోని బానాది సచివాలయ పరిధిలోని ఎం.సింగవరం గ్రామంలో సమగ్ర భూసర్వే గ్రామసభను బుధవారం తహశీల్దార్ జె.రాములమ్మ ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి కలిగిన్న ప్రతి రైతూ ఆధారాలు తీసుకొచ్చి గ్రామ రెవెన్యూ అధికారి వద్ద నమోదు చేసుకోవాలన్నారు. రైతుల అనుభవంలో ఉన్న భూములకు హక్కులు పొందేలా గ్రామసభ ఉపయోగ పడుతుందని చెప్పారు. అందుకే రైతులు గ్రామసభను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి గొంప తులసి, విఆర్ఒ ఎంవి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - భోగాపురం
నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు తగరపువలస బైపాస్ రోడ్‌లో గల శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి ఆలయాన్ని బుధవారం సందర్శించారు. ఆలయ పూజారి రాజగిరి కుసుమ ఆయనను సాంప్రదాయబద్ధంగా ఆహ్వానించి దుస్సాలువతో సత్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించే మహన్నదాన కార్యక్రమం కోసం రూ.15వేలు విరాళాన్ని ఆయన అందజేశారు. కార్యక్రమంలో ప్రభు, సరగడ తొగులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.5.20 లక్షలు విరాళాన్ని అందించిన కర్రోతు

ప్రజాశక్తి - భోగాపురం
మార్క్‌ఫెడ్ ఛైర్మన్, టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో విగ్రహాల వద్ద భక్తులకు జరుగుతున్న అన్నదాన కార్యక్రమాలకు ఆయన వంతుగా బుధవారం రూ.5.20లక్షలు విరాళం అందించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ఏటా వినాయక, దసరా మహోత్సవాలకు విరివిగా విరాళాలు ఇవ్వడం ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

ప్రజాశక్తి-కంటోన్మెంట్
మేరా యువభారత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పట్టణ నిరాశ్రయుల వసతిగృహంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వృద్ధులను వారి కుటుంబసభ్యులతో చరవాణి ద్వారా మాట్లాడించారు. వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. వారి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను చెప్పారు. కొంతమంది చిన్నారులు డాన్సు చేస్తూ వద్ధుల అందరిని ఆనందపరిచారు. కార్యక్రమం అనంతరం వృద్ధులకు మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మేనేజర్ తాడి బాలకృష్ణ (బాలు), పాండ్రంకి సంతోష్ కుమార్, డాన్స్ మాస్టర్ జి.రితిక్, వసతి గృహం సిబ్బంది పాల్గొన్నారు .

సూపర్ సిక్స్ డిమాండ్లను నెరవేర్చాలి

ప్రజాశక్తి-బొబ్బిలి
ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సూపర్ సిక్స్ డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు జెసి రాజు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఎపిటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పిఆర్‌సి కమిషన్‌ను నియమించాలని, ఐఆర్ ప్రకటించాలని, ఆర్థిక బకాయిలు చెల్లించాలని డిమాండ్‌చేశారు. సిపిఎస్ రద్దు చేయాలన్నారు. ఇహెచ్‌ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాలని, ఉపాధ్యాయలకు బోధనేతర పనులు అప్పగించవద్దని, యాప్‌ల భారాన్ని తగ్గించాలని కోరారు. సమావేశంలో నాయకులు చిన్నారావు, సిహెచ్‌జి శర్మ, యుగంధర్, రాజు పాల్గొన్నారు.

కొర్లాంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-గంట్యాడ
ఎస్ఎన్ఎస్‌పిఎ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కొర్లాంలో వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. నేచర్, ఇన్సిప్ సంస్థల సహకారంతో ఏర్పాటుచేసిన శిబిరంలో గంట్యాడ పిహెచ్‌సి వైద్యులు బి.హేమలత వైద్య పరీక్షలు చేశారు. సిడిపిఒ డి.ఉమాభారతి, నేచర్ సభ్యులు చైతన్య, బంగారుబాబు, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

54 మందికి వైద్యసేవలు

శృంగవరపుకోట : మండలంలోని బొడ్డవర పంచాయతీ పరిధిలోని పల్లపుదుంగాడ గ్రామంలో కొట్టాం పిహెచ్‌సి సిబ్బంది బుధవారం వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా 54 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి- రాజాం
పేదల సంక్షేమమే టిడిపి కూటమి ప్రభుత్వ లక్ష్యమని పలువురు ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. జిల్లాలోని పలు గ్రామాల్లో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు బుధవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రాజాం పట్టణంలోని లచ్చయ్యపేటలో నూతన రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ప్రారంభించి, స్వయంగా రేషన్‌ను పంపిణీ చేశారు. అనంతరం రాజాం కూరాకుల వీధిలో వృద్ధులు, వికలాంగులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారి వృద్ధాప్య, వితంతు పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకి మాత్రమే దక్కుతుందన్నారు. అనంతరం రాజాం మాధవబజార్‌లో జిఎస్‌టి 2.0 సంస్కరణలపై ట్రేడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఆనందరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి : మున్సిపాలిటీలోని గొల్లపల్లిలో బుధవారం మంజూరైన వితంతు పింఛన్లను మాజీమంత్రి సుజయకృష్ణ రంగారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛను తీసుకుంటూ భర్త మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం భార్యకు పింఛను మంజూరు చేస్తుందని చెప్పారు. అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రాంబార్కి శరత్, టిడిపి పట్టణ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

లచ్చయ్యపేటలో పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే కోండ్రు మురళి

పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి

సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కృషి

విజయనగరం టౌన్ : ఒకవైపు సంపద సృష్టిస్తూనే, మరోవైపు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్నారని ఎమ్మెల్యే పి.అదితి గజపతిరాజు అన్నారు. బుధవారం 46వ డివిజన్ కణపాక ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ దేశంలోని అత్యధిక మొత్తంలో పింఛన్లు అందజేస్తున్న రాష్ట్రం మనదే అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ నాడే పింఛన్లను అందించడం ద్వారా లబ్ధిదారుల్లో ఆనందం రెట్టింపు అవుతుందన్నారు. విజయనగరం నియోజకవర్గ పరిధిలో సుమారు రూ.11కోట్ల పింఛన్లు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ పల్లి నల్లనయ్య, స్థానిక కార్పొరేటర్ బొద్దూరు గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ హక్కుదారుల వద్దే భూముల కొనుగోలు

జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్రరావు

ప్రజాశక్తి-చీపురుపల్లి
భూమిపై సంపూర్ణ హక్కు ఉన్న వారి వద్ద మాత్రమే భూములను కొనుగోలు చేయాలని జిల్లా రిజిస్ట్రార్ టి.ఉపేంద్రరావు అన్నారు. తనిఖీల్లో భాగంగా బుధవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేశారు. కార్యాలయంలో ఉన్న ప్రతీ రికార్డుని క్షుణ్ణంగా ఆయన పరిశీలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి క్రయ విక్రయాలకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకొని ఎటువంటి ఒడుదుడుకులూ లేవనే నిర్ధారణకు వచ్చిన తరువాత మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. చీపురుపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించి 2025-26 ఏడాదికి రూ. 15.56 కోట్లు మేర రెవెన్యూ లక్ష్యం తీసుకోగా ఇప్పటికే రూ.7.47 కోట్లు మేర వివిధ డాక్యుమెంట్లు ద్వారా ఆదాయం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా లక్ష్యానికి దగ్గరలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ అధికారులను ఆయన అభినందించారు. మిగిలిన లక్ష్యాన్ని కూడా త్వరలోనే పూర్తి చేసేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. భూములు కొనుగోలు విషయంలో కక్షిదారులు రెవెన్యూ రికార్డులతో పాటు, ప్రీవియస్ డాక్యుమెంట్లుతో పాటు కొనుగోలు చేసే భూమి ఎవరిది, ఏ సర్వే నెంబరులో ఉన్నది, స్థానికంగా ఉన్న వారి ద్వారా తెలుసుకొని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. అగ్రిమెంట్లును, కౌలుకు తీసుకున్న భూములను కూడా రిజిస్ట్రేషన్ చేసుకుంటే కొనుగోలు చేసుకునేవారు ఎటువంటి ఇబ్బందులూ ఎదుర్కొకుండా ఉండేందుకు వీలుంటుదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ రిజిస్ట్రార్ టివిఎస్‌కె లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

రికార్డులో తనిఖీ చేస్తున్న జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్రరావు

రక్తదాతలను అభినందిస్తున్న సీతం కళాశాల డైరెక్టర్ శశిభూషణరావు

'సీతం'లో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-విజయనగరం
జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా స్థానిక సీతం కళాశాలలో నిర్వహిస్తున్న ఎన్‌సిసి సంయుక్త వార్షిక శిక్షణ శిబిరంలో భాగంగా బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సహకారంతో డాక్టర్ జాహ్నవి, క్యాంపు కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ తపస్ మండల్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో ప్రారంభించారు. ఎన్‌సిసి కేడెట్లు, అధికారులు స్వచ్ఛందంగా 100 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు, కళాశాల డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ గుంటముక్కల భద్రయ్య, సుబేదార్ ఆలేటి చంద్రరావు, ఎన్‌సిసి అధికారులు కెప్టెన్ సత్యవేణి, లెఫ్టినెంట్ ప్రశాంత్, లెఫ్టినెంట్ కృష్ణ కిషోర్, సిఎస్ఒ సత్యనారాయణ పాల్గొన్నారు.

సుందర పేటలో రక్తదాన శిబిరం

భోగాపురం : మండలంలోని సుందరపేటలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జనసేన నాయకులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 25 యూనిట్ల రక్తాన్ని యువత దానం చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బొల్లు త్రినాధ్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న మరొక ప్రాణాన్ని కాపాడిన వారం అవుతామని అన్నారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు వందనాల రమణ, సీనియర్ నాయకులు పడాల శ్రీనివాసరావు, మాతా నవీన్, చెల్లుబోయిన రాము, జక్కాపురవి, కొండపు రాదా, బుగత గోపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు


ఆయుధపూజ చేస్తున్న బొబ్బిలి రాజులు బేబినాయన, సుజయ్‌కృష్ణ రంగారావు

వైభవంగా ఆయుధ పూజ

ప్రజాశక్తి-బొబ్బిలి
స్థానిక కోటలో బుధవారం ఆయుధ పూజ వైభవంగా నిర్వహించారు. దసరా ముందురోజు ఆయుధ పూజ చేయడం ఆనవాయితీగా వస్తోంది. కోట నుంచి దర్బార్ మహల్ వరకు డప్పు వాయిద్యాలతో బంగారు సింహాసనాన్ని, పని ముట్లను తీసుకెళ్లారు. సుజయకృష్ణ రంగారావు, రామ్‌నాయన, బేబినాయన ర్యాలీగా దర్బార్ మహల్‌కు వచ్చి బంగారు సింహాసనానికి, బొబ్బిలి యుద్ధంలో వాడిన ఆయుధాలకు పూజలు చేశారు. ఆయుధ పూజను తిలకించేందుకు నియోజకవర్గంలోని అధికారులు, టిడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో చేరుకున్నారు.

ఘనంగా ఐసిడిఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-కంటోన్మెంట్
విజయనగరం మండలం దుప్పాడ గ్రామంలో ఐసిడిఎస్ ఆవిర్భావ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ ఇసిసిఇ కార్యక్రమాలు, గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం గురించి, పిల్లలకు గ్రోత్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పైడితల్లి, అంగన్వాడీ కార్యకర్తలు వాడబోయిన బుజ్జి, కె.పద్మావతి, వై.పద్మ, చల్లపేట కార్యకర్తలు ఎ.గౌరీ, పార్వతి పాల్గొన్నారు.

జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన ర్యాలీలు

ప్రజాశక్తి-రామభద్రపురం
జిఎస్‌టి, 2.0 అమలు నేపథ్యంలో మండలంలోని రామభద్రపురం, తారాపురంలో వ్యవసాయ యంత్రాలు, పరికరాలపై తగ్గిన జిఎస్‌టిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎడి మధుసూదనరావు, ఎఒ అమరాశివ, ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ, వాణిజ్య పన్నుల శాఖ అధికారి చంద్రమౌళి, తారాపురం సర్పంచ్ ప్రతినిధి సీతారాం, జిఎస్‌టి సిబ్బంది ప్రకాశ్, దివాకర్, ఆర్‌ఎస్‌కె సిబ్బంది వరలక్ష్మి, మీనాక్షి, మాధురి పాల్గొన్నారు.

రామభద్రపురంలో ర్యాలీ చేస్తున్న వ్యవసాయశాఖ అధికారులు, జిఎస్‌టి సిబ్బంది

నెల్లిమర్ల : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం అవగాహన ర్యాలీ చేపట్టారు. ఎఒ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో జిఎస్‌టి ఏఏ వస్తువులపై తగ్గించారో వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

భోగాపురం: మండలంలోని ముంజేరు గ్రామంలో సూపర్ జిఎస్‌టి, సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగారు రాజు దుకాణదారులతో పాటు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. అంతకుముందు ఆయన ముంజేరు గ్రామంలో పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ స్వరూపరాణి, ఎంపిటిసి పిడుగు వెంకటసత్యం, యూనిట్ ఇంచార్జ్ పిడుగు చందు, గ్రామ టిడిపి అధ్యక్షులు పాలపర్తి లక్ష్మణ్, సచివాలయం సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

వంగర: వ్యవసాయ యంత్ర పరికరాలకు జిఎస్‌టి పన్ను తగ్గింపు పై రైతులకు వంగరలో ఎఒ తట్టికోట కన్నబాబు బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ టి.రాజారావు, తహశీల్దార్ పి.రామారావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట : వ్యవసాయ యంత్రాలు, పరికరాలపై తగ్గిన జిఎస్‌టిపై మండలంలోని గోపాలపల్లి, శివరామరాజుపేటలో ఎఒ కె.రవీంద్ర ఆధ్వర్యాన ట్రాక్టర్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సతీష్, పశు సంవర్ధక శాఖ ఎడి చలపతిరావు, పశు వైద్యాధికారి రామ్‌కుమార్, జిఎస్‌టి అధికారి రాము, సర్పంచులు మహేష్, జగదీష్ పాల్గొన్నారు.

వేపాడ : వ్యవసాయ యంత్రాలు, పరికరాలపై జిఎస్‌టి తగ్గింపుపై వేపాడలో ట్రాక్టర్ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సూర్యనారాయణ, మండల వ్యవసాయాధికారి స్వాతికుమారి, పశువైద్యాధికారి పాల్గొన్నారు

విజయనగరం కోట : సూపర్ జిఎస్‌టి - సూపర్ సేవింగ్స్‌పై బుధవారం నగరంలోని స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ నుండి కన్యకాపరమేశ్వరి కోవెల వరకు టిడిపి నాయకులు కరపత్రాలను పంపిణీ చేసి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ

మహాసభలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు టివి రమణ

కాంట్రాక్టు విధానం రద్దుచేయాలి
సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టివి రమణ

ప్రజాశక్తి-వేపాడ
కాంట్రాక్టు విధానం రద్దు చేసి, కాంట్రాక్టు, స్కీముల పేరుతో ప్రభుత్వ పరిధిలోని పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి టివి రమణ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బుధవారం వేపాడలో సిఐటియు మండల మహాసభ యూనియన్ నాయకులు చల్లా జగన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాటాక్లడుతూ కనీస వేతన చట్టం అమలు చేయకుండా స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్టు కార్మికుల పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు. ఏడాదికి వంద రోజులు ప్రభుత్వ పని చేసిన అందరినీ సర్కారు ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. చట్ట ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. ఐక్య పోరాటాల ద్వారా వీటిని సాధించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి జి.అప్పారావు, విఆర్ఎలు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశా, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇంటర్న్‌షిప్

ప్రజాశక్తి- డెంకాడ
మండలంలోని రఘుమండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బమ్మిడి ఇందిరాదేవి, ఒకేషనల్ ఉపాధ్యాయులు సాగర్, అజిత్ ఆధ్వర్యంలో 9,10 తరగతుల విద్యార్థులకు దసరా సెలవులల్లో భాగంగా ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమగ్ర శిక్ష, ఎన్ఎస్‌డిసి సహకారంతో విద్యార్థులకు చింతలవలస యూనియన్ బ్యాంక్, ఎలక్ట్రికల్ వర్క్ షాపులను సందర్శించి అక్కడ జరుగుతున్న కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించారు. ముఖ్యంగా బ్యాంకింగ్ కార్యకలాపాలలో రోజువారి జరుగుతున్న అకౌంట్స్, నగదు స్వీకరణ, బదిలీ, కస్టమర్లతో మాట్లాడే విధానాన్ని విద్యార్థులు క్రమశిక్షణగా నేర్చుకున్నారని బ్యాంకు మేనేజర్ రవిశంకర్ తెలిపారు. ఎలక్ట్రికల్ విభాగంలోని వస్తువుల పరిశీలన, వాటి వినియోగం, వివిధ వస్తువులను బాగుచేయడం ఎలాగో నేర్చుకున్నారు. ఈ కార్యక్రమలలో పాఠశాల నుంచి ఉపాధ్యాయులు శ్రీనివాస రాజు, బ్యాంకు తరపున చైతన్య, సత్యవతి పాల్గొన్నారు.

పారదర్శకంగా పాలన

ప్రజాశక్తి-చీపురుపల్లి
పారదర్శకంగా పాలనను అందిస్తామని కనకమహలక్ష్మి ఆలయ కమిటీ నూతన ఛైర్మన్‌గా నియమితులైన గవిడి నాగరాజు అన్నారు. కనకమహలక్ష్మి అమ్మవారి ఆలయానికి నూతనంగా ఏర్పాటైన కమిటీతో ఆలయ ఇఒ నానాజీబాబు బుధవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి నాగరాజు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిర్విరామ కృషి చేస్తానన్నారు. స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు సారధ్యంలో అలయ అభివృద్ధికి కమిటీ సభ్యులందరం పని చేస్తామన్నారు. తనను ఛైర్మన్‌గా నియమించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలను తెలిపారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రమాణ స్వీకారంలో పొట్నూరు త్రినాధరావు, ఏ లక్ష్మణరావు, ఎల్ రాధ, జి సత్యం, ఎం శ్రీనివాసరావు, ఏ భారతి, ఐ జయమ్మ, ఎస్ ప్రియాంక, ఎం రామకృష్ణ తదితరులు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి, టిడిపికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి

ప్రజాశక్తి-శృంగవరపుకోట
పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో బుధవారం ఓటరు అక్షరాస్యత వేదిక ఆధ్వర్యంలో గాంధీ జయంతిని నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి శ్రీనాథుల వెంకన్న బాబు, వేదిక అధ్యక్షులు దొడ్డి సూర్యారావు, శాఖ గ్రంథాలయ అధికారి దామోదర శ్రీధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని బాపూజీ సేవా సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు సంఘ సభ్యులు మోపాడ చిన్నికృష్ణ, రవిశంకర్, స్వామినాయుడు, వసంత సత్యారావు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కంటోన్మెంట్
నగరంలోని కొత్తపేట నీళ్ల ట్యాంక్ సమీపంలో విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందాడు.రెండో పట్టణ పోలీసుల కథనం ప్రకారం ... హుకుంపేటకు చెందిన చోడవరపు పైడితల్లి (50) ఇళ్లకు టైల్స్ వర్క్ చేస్తుంటాడు. మంగళవారం రాత్రి కొత్తపేట నీళ్ళ ట్యాంక్ సమీపం లో ఒక మేడపై టైల్స్ వేస్తుండగా ఎలక్ట్రికల్ వైర్‌ను చేతితో పక్కకు నెట్టే క్రమంలో విద్యుత్ షాక్ కు గురయ్యాడు. వెంటనే స్థానికులు ఆటోలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పైడితల్లి మృతి చెందాడు. టూటౌన్ సిఐ టి.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు

వేగావతి నదిలో యువకుడు గల్లంతు

ప్రజాశక్తి-బొబ్బిలిరూరల్
మండలంలోని కునుకువలస వద్దనున్న వేగావతి నదిలో పట్టణానికి చెందిన పాటోజు యోగేష్ కుమార్ గల్లంతయ్యాడు. యోగేష్ భవానీ మాల ధరించాడు. కునుకువలస వద్ద వేగావతి నదిలో స్నానానికి దిగాడు. నది ఉధృతం ప్రవహించడంతో కొట్టుకుపోయాడు. యోగేష్‌తో వెళ్లిన వారు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఆచూకీ కోసం గాలిస్తున్నారు. కొడుకు గల్లంతు కావడంతో తండ్రి వీరాచారి, కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు.

IN THE HON'BLE COURT OF THE I ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT BHEEMUNIPATNAM
O.S. 301/2023
Between:
Sri Korada Venkatesh ...Plaintiff
And:
Smt. Potta Bharathi & 2 others ...Defendants
SUMMONS
To
D-1: Smt. Potta Bharathi,
W/o. Simhadri Appala Narasimha Murthy,
R/at D.No.12-405, Main Road, Parvathipuram,
Vizianagaram-535501
Please take notice that the above suit is filed for declaration of the suit schedule property in the above suit and the same stands posted to **09-10-2025** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **09-10-2025** at **10:30 A.M** in the above Court, failing which the matter will be heard and determined in your absence, exparte as per law
(By Order of the Hon'ble Court)
S.V. Ramana
P.A. Rao (Raju)
Advocates, Visakhapatnam
Cell: 8247473720

IN THE HON'BLE COURT OF THE I ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT BHEEMUNIPATNAM
I.A. 201/2023 in O.S. 301/2023
Between:
Sri Korada Venkatesh ...Petitioner/Plaintiff
And:
Smt. Potta Bharathi & 2 others ...Respondents/Defendants
NOTICE
To
R-1: Smt. Potta Bharathi,
W/o. Simhadri Appala Narasimha Murthy,
R/at D.No.12-405, Main Road, Parvathipuram,
Vizianagaram-535501
Please take notice that the above named petitioner/plaintiff has instituted the above I.A. 201/2023 in O.S. 301/2023 against you and the matter stands posted to **09-10-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **09-10-2025** at **10:30 A.M** in the above Court, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
S.V. Ramana
P.A. Rao (Raju)
Advocates, Visakhapatnam
Cell: 8247473720

IN THE HON'BLE COURT OF THE I ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT BHEEMUNIPATNAM
I.A. 202/2023 in O.S. 301/2023
Between:
Sri Korada Venkatesh ...Petitioner/Plaintiff
And:
Smt. Potta Bharathi & 2 others ...Respondents/Defendants
NOTICE
To
R-1: Smt. Potta Bharathi,
W/o. Simhadri Appala Narasimha Murthy,
R/at D.No.12-405, Main Road, Parvathipuram,
Vizianagaram-535501
Please take notice that the above named petitioner/plaintiff has instituted the above I.A. 202/2023 in O.S. 301/2023 against you and the matter stands posted to **09-10-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **09-10-2025** at **10:30 A.M** in the above Court, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
S.V. Ramana
P.A. Rao (Raju)
Advocates, Visakhapatnam
Cell: 8247473720